
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
21 జూలై 2025
పేజీలు : 08




### ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**రేగొండ జూలై 20 (జనం సాక్షి):** ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. అంతకుముందు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామన్నారు. గత ప్రభుత్వ పదేళ్ల కాలంలో ఒక్క ఇంటిని కూడా ఇవ్వలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రతీ గ్రామంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, నాయకులు ఎన్.సంపత్ రావు, శ్రీనివాసరావు, విజ్ఞాన్ రావు, మాజీ ఎంపిటిసి అయిలి శ్రీధర్, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో వినూత్న మార్పులు

- యూ సీటింగ్...ఆసక్తికరమైన ప్రయోగం
- ప్రతి విద్యార్థి పై కన్ను
- విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకే యూ ఆకారం లో సీటింగ్
- కాలంతో పాటు విద్యావ్యవస్థలో కూడా మార్పులు రావాలి
- అధునాతనమైన బోధన, పోషకాలు కలిగిన ఆహారం, మెరుగైన మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ ప్రతినిధి, జూలై20 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెంచుకొని... ప్రభుత్వం యూ సీటింగ్ పద్ధతికి ఆదేశాలు జారీ చేసిందని...ఇందుకు అనుగుణంగా జిల్లా లోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతి గదిలో సీటింగ్ అమరిక లియు ఆకారంలో ఉండే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశామని ఆదివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.

వార్త మెయిన్ 7లో

# రైతు సమస్యలు పరిష్కరించకపోతే సీఎం ఇంటి ముందు ధర్నా

వార్త మెయిన్ 7లో

## ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో

# మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి

**చెన్నూర్, జులై, 20 (జనం సాక్షి):** కిష్టంపేటలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో కార్మిక గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 256 స్వయం మహిళా సంఘాలకు 25 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి సంఘాల సభ్యులకు పంపిణీ చేశారు. చెన్నూరు, కోటపల్లి, భీమారం మండలాల్లో కొత్తగా మంజూరు అయిన రేషన్ కార్డు లబ్ధిదారులకు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా బలపరుస్తామని అని రంగాల్లో మహిళలకు సహకారం అందిస్తామని విస్మరించడం జరిగిందని మహిళలను కోటీశ్వరులను చేస్తానని కెసిఆర్ కోటీశ్వరుడు అయ్యాడని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్షల కోట్ల నిధులు వృధా చేశాడని కాళేశ్వరం ప్రాజెక్టు తో కాంట్రాక్టర్లు ధనవంతులయ్యారని కాళేశ్వరం ప్రాజెక్టుతో నియోజకవర్గంలోని పలు మండలాల్లో రైతుల పంటలు నష్టపోవడం జరుగుతుందని పంట నష్టపరిహారం కోసం అప్పుడు ప్రభుత్వంతో కొట్టాడని జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు హామీలు అమలు చేస్తున్నామని మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉందని. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుందని గ్రామాల్లో మెరుగైన రవాణా వ్యవస్థ కోసం రోడ్లు వేయించడం జరిగిందని. నియోజకవర్గ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపరచడానికి ఐదు కొత్త బస్సు సర్వీసులను ప్రారంభించడం జరిగిందని. బస్సు డిపో కోసం ఇప్పటికే రవాణా శాఖ మంత్రి జరిగేలా విన్నవించడం జరిగిందని, సోమనపల్లి గ్రామంలో నూతనంగా 200 కోట్ల రూపాయల నిధులతో ఇంటిగ్రేట్ స్కూల్ కట్టించడం జరుగుతుందని, విద్యా, వైద్యం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని 18 నెలల్లో సుమారు 500 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇవ్వడం జరిగిందని,రేషన్ కార్డు ఉన్నవారికి అందరికీ సన్న బియ్యం ఇవ్వడం జరిగిందని నియోజకవర్గంలో సుమారు 8000 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**గణపురం,జులై 20 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ ఓ గుజ్జుల లావణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఎంపీసీ, బైపీసీ విభాగంలో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఉందని ఈ అవకాశాన్ని విద్యార్థిని లు సద్వినియోగం చేసుకోవాలని లావణ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణ

# రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చునూరి కరుణాకర్...



**భీమదేవరపల్లి, జూలై 20(జనం సాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల పరిపాలన చెయ్యని పని కాంగ్రెస్ పార్టీ 18 నెలల్లో చేసిన పనిని చూసి ప్రజలు సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చునూరి కరుణాకర్ పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలం ములకనూరు అంబేద్కర్ కూడలి వద్ద ఆదివారం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా చేయని,పనులు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తుంది అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక కుంభకోణాలు చేశారు. ఉద్యమకారులకు విద్యార్థుల విద్యార్థులకు పది సంవత్సరాల కాలంలో ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రవాణా శాఖ,మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్రంలో 60 వేల ఉద్యోగాలతో పాటు ఈ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాల ఏర్పాటు చేసి నిరుపేద ప్రజలకు అందజేస్తున్నారు. నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు,సన్న బియ్యం,ఆత్మీయ భరోసా,200 ఉచిత కరెంటు,ఆడబిడ్డలకు ఫ్రీ బస్సు,పెళ్లయిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేసింది.రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుందని అన్నారు.స్థానిక ఎలక్షన్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఏర్పాటు చేస్తోందన్నారు.

## ఏబీఏపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తిరుమల్రావు ఎన్నిక



**నస్పూర్,జూలై20(జనంసాక్షి):** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ (ఏబీఏపీ) జాతీయ ప్రధాన కార్యదర్శిగా మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన బేతి తిరుమల్రావు ఎన్నికయ్యారు.ఆదివారం తమిళనాడులోని తిరువాన్నమాళైలో జరిగిన ఏబీఏపీ జాతీయ మహాసభలో ఏబీఏపీ గౌరవ అధ్యక్షుడు పీఎన్కే మీనన్,శభరిమల మేళ్శాంతులు పాల్గొని ఏబీఏపీ జాతీయ కమిటిని నియమించారు.అధ్యక్షుడుగా అయ్యప్పదాస్, ప్రదాన కార్యదర్శిగా మంచిర్యాలకు చెందిన బేతి తిరుమల్రావును నియమించారు. తిరుమల్రావు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా 2వ సారి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు అధ్యక్షుడు అయ్యప్ప దాస్ పేర్కొన్నారు. బేతి తిరుమల్రావు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మంచిర్యాల జిల్లా ఏబీఏపీ అధ్యక్షుడు డాక్టర్. చుంచు రాజకిరణ్, గౌరవ అధ్యక్షుడు కొండు నర్సింహా రావు, ప్రధాన కార్యదర్శి ఎల్క సంతోష్, కోశాధికారి బొడ్డు లచ్చన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి భాస్కర్ల రాజేశంలు హర్షం వ్యక్తం చేస్తూ, జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాస్కు కృతజ్ఞతలు తెలిపారు.

# సల్లంగ చూడు పోచమ్మ తల్లి



**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా వైభవంగా కొన సాగుతున్నాయి. స్థానిక మార్వాడి ధర్మశాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో బోనాల జాతరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరయ్యారు. బోనాల కుండలకు ప్రత్యేక పూజలు చేసి, బోనం కుండను తలపై ఎత్తుకొని శోభయాత్రలో పాల్గొన్నారు. బోనాల జాతర సందర్భంగా మహంకాళి అమ్మవారు, పోతరాజులు, పెద్దపులి వేషధారణలో చేపట్టిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మార్వాడి ధర్మశాల నుండి పట్టణ పురవీధుల గుండా అశోక్ రోడ్ లోని పెద్ద పోచమ్మ వరకు శోభాయాత్ర ఉత్సాహంగా సాగింది. అనంతరం మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించి, మొక్కలను తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ... మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండగ నిలవెత్తు నిదర్శనంగా నిలుస్తాయని అన్నారు. అమ్మవారి దయతో పాడి పంటలు సమృద్ధిగా పండి, పిల్ల పాపలు, గొడ్డుగోదా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌ల ఫోరం ఎన్నిక

- అధ్యక్షుడిగా చందుపట్ల రాజి రెడ్డి



**పరకాల, జులై20 (జనంసాక్షి):** ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌ల జిల్లా ఫోరం అధ్యక్షుడిగా చందుపట్ల రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రోజున నర్సంపేట మార్కెట్‌లో వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ లందరూ పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డిని అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా గంట సంజీవరెడ్డి,జనరల్ సెక్రెటరీగా బనుక శివరాజ్, ఉపాధ్యక్షులుగా రేగా కళ్యాణి, రావుల హరీష్ రెడ్డి ,ఇస్లావత్ సుధాకర్ కార్యదర్శిగా నల్ల ఆండాలు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా చైర్మన్‌ల ఫోరం అధ్యక్షుడు చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు సహకరించిన జిల్లాలోని అన్ని మార్కెట్ కమిటీల చైర్మన్‌లకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేశారు. వరంగల్ జిల్లాలోని మార్కెట్ సమస్యల పరిష్కారానికి అందరు సహకారంతో కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ మార్కెట్ కమిటీల చైర్మన్లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

- కాంగ్రెస్ పార్టీ మోసాలు భరించలేక బీఆర్ఎస్ లోకి చేరికలు
- తెచ్చిన అభివృద్ధి పనులను వెనక్కి పంపిన అసమర్థ ఎమ్మెల్యే
- కెసిఆర్ పాలనలో నియోజకవర్గ అభివృద్ధి
- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నల్లబెల్లి, జూలై 20 (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సుమారుగా 100 మంది ఆ పార్టీని వీడి మేడిపల్లి రాజు గౌడ్ ఆధ్వర్యంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం బీఆర్ఎస్ లో చేరారు. వారికి పెద్ది బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసాలు భరించలేకే బీఆర్ఎస్ పార్టీలో యువత చేరుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నర్సంపేట నియోజకవర్గం అనేక అభివృద్ధి పనులను తీసుకొచ్చానని చెప్పారు. తెచ్చిన అభివృద్ధి పనులను చేయకుండా వెనక్కి పంపిన అసమర్థ ఎమ్మెల్యే మాధవ రెడ్డి అని విమర్శించారు. రైతుల అభివృద్ధి కోసం కెసిఆర్ తో కొట్లాడి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టానని తెలిపారు.గోదావరి జలాలతో నియోజకవర్గ రైతులు కాళ్లు కడిగానని తెలిపారు. రెండు పంటలకు సాగునీరు అందించి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేశానని అన్నారు. కానీ ప్రస్తుత ఎమ్మెల్యే నియోజకవర్గానికి కనీసం కోటి రూపాయల అభివృద్ధి పనులను కూడా తీసుకురాని దద్దమ్మ అని ఎద్దేవా చేశాడు.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో యువత ఆలోచన చేసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ద స్వప్న, ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, మాజి సర్పంచ్ నానబోయిన రాజారాం, మండల నాయకుడు గందె శ్రీనివాస్ గుప్తా, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌ల కమిటీ నియామకం



**నర్సంపేట జూలై 20 (జనంసాక్షి):** నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల ఆదివారం నూతన కమిటీ నియమించడం జరిగింది .ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులు గా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవ్ రెడ్డి. అధ్యక్షులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి. ప్రధాన కార్యదర్శిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్. ఉపాధ్యక్షులుగా ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి ,మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ నాయక్ , నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్ రెడ్డి మరియు కార్యదర్శి గా కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండలు శ్రీరామ్ . నియమితులయ్యారు.అనంతరం నూతన కమిటీ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి.క్యాంప్ ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటా చారి ,స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూలకంటి లావణ్య శిరీష్ రెడ్డి, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆఅధికారులు అవినీతి మయం

- లంచాలకు మరిగి
- మానవత్వం మరిచి
- దిగజారి పోతున్న వ్యవస్థ



**బెల్లంపల్లి, జులై 20, (జనంసాక్షి):** ప్రభుత్వ అధికారులు నీతి, నిజాయితీగా విధులు నిర్వహించాల్సి ఉండగా వారు లంచాలకు మరిగి మానవత్వం మరిచి మరీ శవాలపై పేలాలు ఏరుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఏసీబీ అధికారుల దూకుడుతో అవినీతి అధికారులు బేజారు అవుతున్నారు. ఈనెల 19న మంచిర్యాల జిల్లాలో కార్మిక శాఖకు చెందిన ఇద్దరు అధికారులను మంచిర్యాలలో ఒకరిని, బెల్లంపల్లిలో ఒకరిని వేర్వేరుగా వలపన్ని పట్టుకోవడం జిల్లాలోనే సంచలనం సృష్టించింది. ఇద్దరు అధికారులు కూడా మరణించిన కార్మికనికి రావాల్సిన పరిహారం కోసం దరఖాస్తు చేసుకుంటే వారి శవాలపై పేలాలు ఏరుకున్నారు. మంచిర్యాల అధికారి యాభై వేలతో దొరికితే బెల్లంపల్లిఅధికారిణి ముప్పై వేల రూపాయలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కింది. ప్రభుత్వ అధికారులు ప్రజలకు సేవ చేయాల్సి ఉండగా ప్రజలకు సేవ చేయకుండా లంచాలకు మరిగి మానవత్వం మరిచి వ్యవస్థను పాడు చేస్తున్నారు. అధికారులపై పిర్యాదు వస్తే చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తి నట్టుగా వ్యవహరించడం వల్ల అవినీతి రాజ్యమేలుతుంది. అందులో అవతలి వ్యక్తుల స్థితిగతులు చూడకుండా మీకు గంత లాభం చేస్తున్నాం మాకు మేము చెప్పినంత ఇవ్వాల్సిందేనని మరీ అదేదో వారికి బాకీ పడ్డట్టుగా ముక్కుపిండి లంచాలు వసూలు చేయడం పరిపాటి అయింది. ఇప్పటికైనా ఏసీబీ అధికారుల దాడులకు బయపడి ప్రభుత్వ అధికారులు లంచాలకు దూరంగా ఉంటారో లేదా షరా మాములే అన్నట్టుగా వ్యవహరిస్తారో చూడాలి.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే రేవూరి లక్ష్యం

- కొయ్యడ శ్రీనివాస్



**పరకాల జులై 20 (జనంసాక్షి):** పరకాల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి లక్ష్యమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రోజున పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపాలిటీ 13వ వార్డ్ పరిధి లో పాస్టర్ బొచ్చు ప్రకాశం ఇంటి ఆవరణలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వార్డ్ పరిధిలోని సమస్యలపై సమన్వయ కమిటీ సభ్యుల దృష్టికి పట్టణ కమిటీ దృష్టికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని తెలిపారు . 13వ వార్డు ఇంచార్జ్ మెరుగు శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిధులుగా పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ పరకాల పట్టణాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశలో నడిపించుటకు అనేక నిధులతో అభివృద్ధి పనులు చేపిస్తున్నాడని,గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో పరకాల పట్టణం అభివృద్ధిలో శూన్యమై అనేక సమస్యలతో ఇబ్బందులకు గురైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష చేసి ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించడమే ఏకైక లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని తెలిపారు. పరకాల పట్టణాన్ని విద్యా వైద్య పరిశ్రమలు వ్యాపార వాణిజ్య రంగాలలో ముందు ఉంచాలని, పట్టణంలోని డ్రైనేజీ సమస్య, సిసి రోడ్లు నిర్మాణం కోసం అనేక నిధులు తీసుకొచ్చారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లల్లో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా బిల్లులు అందించుటకు అధికారులతో మాట్లాడి పేదల కల నెరవేరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర టెంపుల్ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు,సమన్వయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, బొచ్చు సారయ్య , బాబు, మెరుగు రామన్న, బొచ్చు భాస్కర్, శ్రీధర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొచ్చు మహేష్, సరిత, బొచ్చు జెపి, జితేందర్, బాబు పాల్గొన్నా రు.

# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

- ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలి
- ఈనెల 27వ తేదీన ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక బహిరంగ సభను విజయవంతం చేయాలి ఆదివాసీ నాయకులు



**కాటారం, జూలై 20, (జనంసాక్షి):** దండకారణ్యంలో ఆదివాసుల పై దాడులను ఆపివేయాలని ఆదివాసీ నాయకులు అన్నారు. కాటారం మండల కేంద్రం లో జులై 27వ తేదీన తలపెట్టిన బహిరంగ సభకు సంబందించిన సన్నాహాక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక నాయకులు మాట్లాడుతూ అడవులలోని కొట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం,, గ్రీన్ హంట్, ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ ం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుక, మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు.దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు ,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.భూమి, భుక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామి కవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా,యువజన, విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు ముడి మడుగుల మల్లన్న. దాముక లక్ష్మణ్, టి. రత్నకుమార్, బాలసాని రాజయ్య, గుమ్మడి కొమురయ్య , రామిళ్ల బాపు, పీక కిరణ్, ఐతా బాపు, లెనిన్, ఆదివాసీ నాయకులు సుంకరి మల్లేష్, పొలం రాజేందర్, సోదుల శంకర్, కత్తెర్ల మధు నయ్య, అక్కల బాపు పాల్గొన్నారు.

# ఘనంగా మడేలయ్య స్వామి బోనాలు



**శ్రీరాంపూర్, జూలై20 (జనంసాక్షి):** నస్పూర్ మండలం సీసీసీలో ఆషాడ మాసం మడేలయ్య స్వామి బోనాలు మండల అధ్యక్షులు దొడ్డిపట్ల రవీందర్,గ్రామ అధ్యక్షులు దర్గుల, పైడిద్ద కార్యదర్శి రాయరాకుల,రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల జాతర శ్రీ మడేలయ్య స్వామి సీతాలమ్మ ఈదమ్మ దేవతలకు దీప దూప నైవేద్యాలతో ప్రత్యేకమైన పూజలు నిర్వహించడం జరుగుతుందని,అందులో భాగంగా ఆదివారం సిసిసి హనుమాన్ టెంపుల్ నుండి మడలయ్య స్వామి గుడి వరకు రజకులు అందరూ బోనాల జాతరలో పాల్గొని ఆటపాటలతో ఘనంగా నిర్వహించడం జరిగిందని,ఆషాడ మాసంలో నిర్వహించే మడేలయ స్వామి బోనాలుకు విచ్చేసినటువంటి రజక కుల బాంధవులందరికి ధన్యవాదాలు తెలియజేస్తూ రజకుల చిరకాల కోరిక రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని,18 రాష్ట్రాలు మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్సీ రిజర్వేషన్లు కొనసాగుతున్నారని,అదేవిధంగా నస్పూర్ మున్సిపాలిటీలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహా ం, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, రజకులు న్యాయమైన డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తంగళ్ళపల్లి బాపు ఉపాధ్యక్షులు నంగునూరు సారయ్య రాగల రాజయ్య మండల కార్యదర్శి పుట్టపాక తిరుపతి మండల ఉపాధ్యక్షులు సామ్రాజు రమేష్ గ్రామ ఉపాధ్యక్షులు శంకర్ పాయిరాల రాజ య్య కొత్త కొండ సాంబయ్య రాగుల ఓదెలు బాలయ్య శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

# హోమ్ గార్డ్ల సమస్యలను పరిష్కరించాలి

- ఎంసిపిఐయూ డిమాండ్



**బెల్లంపల్లి, జులై 20, (జనంసాక్షి):** రాష్ట్రంలోని హోమ్ గార్డ్ ల సమస్యలను పరిష్కరించాలని, ప్రతి నెల ఒకటో తారీకు జీతాలు అందించాలని ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐయూ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ హోంగార్డ్స్ అనేది భారతదేశంలో 1946 డిసెంబర్లో పురుడు పోసుకుందని అన్నారు. స్వచ్ఛంద దళం, పౌర అల్లర్లు, మత అల్లర్లను నియంత్రించడంలో పోలీసులకు సహాయం చేయడానికి, తదనంతరం స్వచ్ఛంద పౌర దళం అనే భావనను అనేక రాష్ట్రాలు స్వీకరించాయన్నారు. 1962లో చైనా దురాక్రమణ నేపథ్యంలో కేంద్రం రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సలహా ఇచ్చిందన్నారు. ఇప్పుడు వాళ్ల స్థితిగతులు తారుమారై హోంగార్డుల కన్నీళ్లు తుడిచే నాథుడు లేడన్నారు. అడుగడుగునా ఆంక్షలు, ప్రశ్నిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15 వేలమంది హోమ్ గార్డులు ప్రజల కోసం ఆహర్నిశలు సేవలందిస్తున్నారన్నారు. వానకు తడిచి ఎండకు ఎండి విధులు నిర్వహిస్తున్నా వారిని ఎప్పటికి చిన్నచూపు చూస్తున్నారన్నారు. ప్రజాప్రతినిధుల రాజకీయ సభలు, సమావేశాలు ఎక్కడ పెట్టిన బందోబస్తు సమర్థంగా నిర్వహిస్తారని, ప్రజల కోసం, శాంతి భద్రతల కోసం ఎంతోమంది హోమ్ గార్డ్ లు ప్రాణాలు అర్పించారన్నారు. అయినా ప్రభుత్వాలకు హోమ్ గార్డ్ ల సంక్షేమం గురించి ఏమాత్రంపట్టింపు లేదన్నారు. హోమ్ గార్డ్ లకు అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి భద్రత కల్పించడం లేదన్నారు. 2016 నుండి హోంగార్డ్ కుటుంబాలకు కారుణ్య నియామకాలు లేక వారి పిల్లలు వారి కుటుంబాలు చాలా దయనీయ పరిస్థితుల్లో జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కుని కోల్పోయి భిక్షాటన చేసే పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ఎన్నో మార్లు విజ్ఞప్తులు చేసిన సాక్షాత్తు ఆనాడు ముఖ్యమంత్రి ప్రతిపక్ష హోదాలో అండగా నిలబడి ఈనాడు కనీసం హోంగార్ల గురించి పలకరింపు కరువైంది ఆరోపించారు. ఈ శాఖకు అధిపతి లేక సమస్యలు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఉమ్మడి జిల్లాల నుండి నూతల జిల్లాలు ఏర్పడిన నాడి నుండి నేటి వరకు దాదాపు 100 కిలోమీటర్లు ప్రయాణం చేసి ఉద్యోగం చేస్తున్నారన్నారు. వారి పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందని, తల్లిదండ్రుల పోషణ భారం అవుతుందని, కానిస్టేబుల్ వలె వీరికి టీ ఏ లు, హెచ్ఆర్ఏ లు లాంటి అలావెన్స్ అందించాలన్నారు. ముఖ్యమంత్రి డిసెంబర్ 6 తారీకు ప్రకటించిన హెల్త్ కార్డులకు ఇప్పటివరకు మోక్షం లేదని వెంటనే హెల్త్ కార్డులు అందించాలని అన్నారు. అంగన్వాడి తరహాలో హోంగార్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. హోమ్ గార్డ్ లకు కారుణ్య నియామకాలు అమలు చేయాలన్నారు. కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ లో సీనియార్టీ ప్రతిపాదికన ఎక్స్ సర్వీస్ మెన్‌కు ఇస్తున్న సడలింపులు హోంగార్లకు ఇవ్వాలన్నారు. ప్రతినెల పోలీసులతోపాటు ఒకటవ తారీఖు వేతనాలు అందజేయాలని కోరారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా హోమ్ గార్డ్ల సమస్యలను పరిష్కరిస్తామని బహిరంగ ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, ఆరెపల్లి సతీష్ పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తు పట్టుబడ్డ డీజిల్ వేలం



**నేరడిగొండ జులై20(జనంసాక్షి):** మండలంలో అక్రమంగా తరలిస్తు విక్రహిస్తున 2330 లిటర్ల డిజిల్ ను పట్టుకొని కేసు నమోదు చేసి సిజ్ చేయబడిన ఇట్టి డీజిల్ 2330 లిటర్లను అదనపుకలెక్టర్ (పౌరస రఫరాల) ఆదిలాబాద్ వారు వేలం వేయుటకు ఉత్తర్వులు జారిచేశారు.కావున తేది 22.07.2025 మంగళవారం రోజున ఉదయం 11గంటలకు వేలం(ఓపెన్ యాక్షన్‌గా) పోలీస్ స్టేషన్ నేరడిగొండలో నిర్వహించబడును.అందువలన ఆసక్తి కలవారు వేలంపాట (ఓపెన్‌యాక్షన్)లో పాల్గొనలని మండలతహసీల్దార్ ఎంఏ కలిమ్ పేర్కొన్నారు.

# మాజీ ఎంపీటీసీని పరామర్శించిన బిజెపి నాయకులు



**సారంగాపూర్,జులై20(జనంసాక్షి):** సారంగాపూర్ మండల ఆలూరు గ్రామ మాజీ ఎంపీటీసీ తోట భోజన్న ఎడుమా కాలికి కాంచి సీసా తగలడం వల్ల పెద్ద గాయం అవడంతో ఇంట్లోనే రెస్ట్ తీసుకున్నారు.తన ఆరోగ్య పరిస్థితిని చూడడానికి బిజెపి అధ్యక్షులు నరేష్ బిజెపి ముఖ్య మండల నాయకులు ఆదివారం పరామర్శించారు. తొందరగా కోలుకోవాలని భగవంతుడు ప్రార్థిస్తూ మళ్ళీ రాజకీయంగా ఎదగాలని కోరారు.

# అడెల్లి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న గండిపేట ఏసీపీ రమణ గౌడ్



**సారంగాపూర్,జులై20(జనంసాక్షి):** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రం మహ అడేల్లి పోచమ్మ అమ్మవారిని ఆదివారం హైదరాబాద్ గండిపేట ఏసీపీ జివి రమణ గౌడ్ సతీసమేతంగా ప్రత్యేక హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు వారికి సాధారణ స్వాగతం పలికారు. ఆయనకు ఆలయ కమిటీ చైర్మన్ సింగం బోజా గౌడ్ శాలువలతో సన్మానించారు. ఇందులో మాజీ జెడ్పిటిసిల ఫోరం అధ్యక్షులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, దశరథ్ రాజేశ్వర్, ప్రభాకర్ గౌడ్‌లు ఉన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**మల్హార్, జులై 20(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండలంలో తాడిచర్ల గ్రామానికి చెందిన తాంద్ర జక్కమ్మ అనారోగ్య కారణాలతో మరణించ గా వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అలాగే ఆకుల ఓదెలు, ఎండి అలీమ్‌లు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించి వారికి అధైర్య పడద్దు అండగా మేము ఉంటాం అని ధైర్యం చెప్పారు. కిషన్ రావు పల్లిలో పొలం రామయ్య, గాదం పల్లిలో గాదాం భూద మ్మా కుటుంబాలను పరామర్శించారు. వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, జాగరి హరీష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నూతన గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక



**కడెం జులై 20(జనంసాక్షి):** కడెం మండలంలోని మాసాయిపేట గ్రామంలో నూతనంగా గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రత్నాల రాజేష్, ప్రధాన కార్యదర్శి, బుర్ర రమేష్ గౌడ్, క్యాషియర్‌గ సంగం చంద్రశేఖర్ పటేల్, ఉపాధ్యక్షులుగా గొట్టం తిరుపతి, నేరెళ్ల రాజేశ్వర్, సలహాదారుడిగా దాసరి రాజేష్‌లను, అలాగే పలువురు సభ్యులను ఆదివారం రోజున గ్రామస్తుల సమక్షంలో ఎన్ను కోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతోపాటు ప్రతి ఒక్కరు కూడా గ్రామ అభివృద్ధికి భాగస్వాములై గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని, ఇప్పుడు ఉన్న దానికంటే భవిష్యత్తులో గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, గ్రామస్తులు ప్రతి ఒక్కరు కూడా అభివృద్ధి పతానికి అడుగులు వేస్తూ ముందుకు సాగాలని కోరారు.

## ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో బోనాల పండగ



**జైనథ్ జూలై 20(జనంసాక్షి):** జైనథ్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో ఘనంగా బోనాల పండగ ఘనంగా జరుపుకోవాలని జరిగింది గ్రామాలలోని పోచమ్మ తల్లి ఆలయాలలో వెళ్లి విద్యార్థిని విద్యార్థులందరూ ఉపాధ్యాయులు గ్రామ ప్రజలందరూ కలిసి ఘనంగా బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తమ విద్యార్థులు బోనాల పండగ జరుపు కోవడం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల పండగల గురించి పిల్లను తెలియపరుస్తున్నట్లు అవుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వమే పిల్లలతో చేయించాలని నిర్ణయించటంతో ఈ పండుగను తమ పాఠశాలలో జరుపుకుంటున్నామని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ బిజెపి పార్టీ నాయకులు అగ్గ మనోజ్ యాదవ్ కొర్రి శ్రీనివాస్ పెండెం వెంకన్న సామలింగన్న బంగారి పోచేరం తుడం దినేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి



**పరకాల, జులై 20 (జనంసాక్షి):** పరకాల పట్టణంలో 40 ఏళ్లుగా చేపలు అమ్ముకుంటున్న స్థలంలోనే చేపల మార్కెట్ నిర్మించి మత్స్యకారులను ఆదుకోవాలని ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌడుగు వెంకట్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజున పట్టణంలోని చేపల మార్కెట్ వద్ద తెలంగాణ మత్స్యకార కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొజ్జం స్వామి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పరకాల మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా బొజ్జం స్వామి, ప్రధాన కార్యదర్శిగా మోరే కుమారస్వామి లతోపాటు 16 మందితో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మోరే పరశురాములు, యాదగిరి, గోల్కొండ విక్రమ్, కుక్కల సారంగపాణి ,కిరణ్, బోయిని రమేష్, కొమురయ్య, బొజ్జం శ్యామల, మోరె కోమల, వీర్ల మంజుల, గోల్కొండ హిమబిందు, గువ్వ రేణుక పాల్గొన్నారు.

## సిపిఐ నిరుపేద కార్యకర్తకు ఆర్థిక సాయం అందించాలి

- **సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి శాంతి కుమార్**



**రేగొండ జూలై 20 (జనంసాక్షి):** మండలంలోని చిన్నకోడెపాక గ్రామానికి చెందిన సిపిఐ కార్యకర్త తనికెళ్ల సాంబయ్య కు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పైల్ల శాంతి కుమార్ డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతూ వివిధ దవాఖానాలు తిరిగిన నయం కాక చివరికి కాలుకు ఇన్ఫెక్షన్ సోకి మోకాలు వరకు కాలు తీసేయాల్సి వచ్చిందని తమ వద్ద ఆర్థిక వనరులు లేక వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో వైద్యం చేసుకుంటున్న సాంబయ్య దీన స్థితి పై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం సాంబయ్యను పరామర్శించి ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పారు. నిరుపేద కుటుంబానికి చెందిన సాంబయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడిపే వాడనీ ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని సాంబయ్య కుటుంబానికి చేయూతనియ్యాలని శాంతి కుమార్ డిమాండ్ చేశారు.

# కార్మికుల వ్యతిరేక బిల్లు వెంటనే రద్దు చేయాలి

- **ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు**




**మంచిర్యాల ప్రతినిధి జూలై 20 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన జి ఓ 282 ను రద్దు చేయాలని ,కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన జి ఓ 282 కేంద్ర ప్రభుత్వ 4 లేబర్ కోడ్‌లకు అనుకూలంగా ఉందని కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి స్వస్తి పలికే ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు పేర్కొన్నారు.ఆదివారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి పౌలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేకల దాసు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నెంబర్ 282 ను రద్దు చేయాలి.డిమాండ్ చేశారు ఇది తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లకు అనుకూలమైనది అని విమర్శించారు.ఈ నెంబర్ 282 దుకాణాలు,షాపింగ్ మాల్స్, షోరూమ్స్ లలో పని చేసే కార్మికులకు 8 గం ల పని నుండి 10 గంటలు పని చేయాలనే సూచించటం దారుణమని పేర్కొన్నా రు. కార్మికుల హక్కులను కోల్పోయే ఈ 282ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జి.ఓ 282 షాప్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాన్ని తీసుకువచ్చారు, తద్వారా ఇది పది లేదా అంతకంటే ఎక్కువ మంది కార్మికులను నియమించే దుకాణాలు, షాపింగ్ మాల్స్ కి వర్తిస్తుంది.రిటైల్ రంగంలోని మెజారిటీ కార్మికులను పని దినం యొక్క వ్యవధిపై పరిమితితో సహాఏవైనా హక్కుల నుండి మినహాయించడానికి వీలు కల్పిస్తుంది .పట్టణ,పారిశ్రామిక కార్మికుల్లో ఎక్కువ మంది అత్యంత ప్రమాదకరమైన, దారుణమైన పరిస్థితుల్లో పనిచేయవలసి వస్తుంది. పని ప్రదేశంలో భద్రతపై ఎటువంటి నియంత్రణలు ఉండవు. ఫ్యాక్టరీల భద్రతా ఆడిట్‌ల కోసం ప్రైవేట్ ఏజెన్సీలను నియమించాలని అగ్నిమాపక శాఖకు ఇటీవల ప్రభుత్వం ఆదేశించడం అంటే, ఫ్యాక్టరీలలో కార్మికుల భద్రతను నిర్ధారించే బాధ్యత నుండి ప్రభుత్వం విస్మరిస్తోంది.దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించడానికి, కార్మికు లపై మరింత ఎక్కువ దోపిడీని చట్టబద్ధం చేయడానికి మరియు పెట్టుబడి దారులకు అత్యధిక లాభాలు రావటానికి హామీ ఇవ్వడానికి పోటీ పడుతున్నాయి. సమాన పనికి సమాన వేతనం, పని ప్రదేశాలలో మరియు బహిరంగ ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించాలని కార్మికులు డిమాండ్ చేశారు .లేబర్ కోడ్‌ల మార్పులను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి పౌలు,కలిందర్ అలీ ఖాన్,బీమనదుని సుదర్శన్, వీరభద్రయ్య, బాజీ సైదా,కొట్టే కిషన్‌రావు,జాడి పోషం,అఫ్రోజ్ కాన్, కొమురయ్య, మధు, సత్యనారాయణ,రాయమల్లులు పాల్గొన్నారు.

## అకాల మరణం పార్టీకి తీరని లోటు



**నర్సంపేట జూలై 20 (జనంసాక్షి):** నర్సంపేట మండలంలోని ఇటుకల పల్లి గ్రామంలో. సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కామ్రేడ్ మంకాల శ్రీను. అకాల మరణం పార్టీకి తీరనిలోటు అమరత్వం వృధా కాదని నీఆశయాలను ముందుకు తీసుకెళదామని భౌతిక గాయానికి పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య. మాట్లాడుతూ గ్రామంలో ప్రజా సమస్యల కోసం పరితపించిన నాయకుడు అని గ్రామపంచాయతీలో వార్డు సభ్యునిగా పార్టీలో శాఖ గ్రామ కార్యదర్శిగా అనేక బాధ్యతలను గ్రామంలో నిర్వహించారు ప్రజా సమస్యలు పోడు భూములు గ్రామంలో ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను ప్రభుత్వ విధానాలు ఇబ్బందులు పెడుతుంటే ఆ సమస్యలపై గ్రామంలోని ప్రజలందరినీ కూడగట్టి ప్రజా సంఘాలు పెట్టి ఎన్నో పోరాటాలను నిర్వహిం చారని అలాంటి నాయకుడు ప్రజల మధ్య లేకపోవడం దురదృష్టకరమని అన్నారు నేటి రాజకీయాలలో ఆర్థిక వనరుల సంపాదనే లక్ష్యంగా రాజకీయా లు చేస్తున్న సందర్భంలో నీతి నిజాయితీగా ప్రజల కోసం పనిచేయాలి కమ్యూనిస్టు పార్టీని ముందుకు నడిపించాలి అప్పుడే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అందుకోసం సిపిఎం పార్టీని ఎంచుకున్న నాయకుడు కామ్రేడ్ మాంకాల శీను ఆయన కొనియాడారు ఆ కామ్రేడ్ అకాల మరణం పార్టీకి గ్రామ ప్రజలకు నీతి నిజాయితీతో రాజకీయాలు చేస్తున్న వాళ్లకు చాలా బాధకరమని అందుకోసం యువత నీతి నిజాయితీ కలిగిన రాజకీయాల వైపు పయనించినప్పుడే మాంకాల శ్రీకన్ లాంటి నాయకునికి నిజమైన నివాళి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి. నమిండ్ల స్వామి.ముంజలసాయిలు. హనుమ కొండ శ్రీధర్. అనంతగిరి రవి. కడియాల మనోహర్. మలహల్రావు .శ్రీనివా సరెడ్డి గడ్డమీది బాలకృష్ణ బుడిగ సమ్మయ్య లింగయ్య గ్రామ ముఖ్య నాయకు లు ఎస్కే అన్వర్ పెండ్యాల సారయ్య బస్కే మొగిలి కోనే మల్లారెడ్డి నీరటి బాల కుమారు ఇండ్ల కొమ్మాలు నజూర్ సంజీవ నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై పట్టింపేది...!

- **ఎస్సీ కాలనీలో పేరుకుపోయిన చెత్తాచెదారం**
- **8 నెలలుగా వెలగని వీధిలైట్లు**
- **పట్టించుకోని సంబంధిత అధికారులు**



**చెన్నారావుపేట, జూలై 20 (జనంసాక్షి):** పారిశుద్ధ్యంపై పంచాయతీ అధికారులకు పట్టింపు లేకుండా పోయింది. మండలంలోని తిమ్మరాయుని పహాడ్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్యం ఎక్కడికక్కడ లోపించింది. రోడ్డుకు ఇరువైపుల ఉన్న సైడ్ కాలువల్లో పేరుకు పోయిన చెత్తను గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించడం లేదని కాలనీవాసులు తెలిపారు. అంతేకాక తొలగించిన చెత్తాచెదారాన్ని రోడ్ల వెంటే వదిలిపె ట్టారని అంతేకాక రోడ్ల వెంట ఉన్న పిచ్చి మొక్కలను కూడా తొలగించక పోవడంతో రాత్రి వేళల్లో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని దుర్వాసన వెదజల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.పారిశుద్ధ్యం లోపించడంతో వర్షాకాలంలో రోగాల బారిన పడే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతు న్నారు. అదేవిధంగా గత ఎనిమిది నెలలుగా కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని రాత్రి వేళల్లో బయటికి వెళ్లాలంటే భయమే స్తుందని గ్రామపంచా యతీ కార్యదర్శికి, గ్రామ స్పెషల్ ఆఫీసర్‌కు ఎన్ని మార్లు చెప్పినా పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళా మృతి



**పర్వతగిరి జూలై 20 (జనంసాక్షి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం దూపతండ కు చెందిన దారంసోత్ నేజి(67) వర్షం వల్ల కరెంటు పోవడంతో కరెంటు పోల్ దగ్గరకు వెళ్లి కరెంటు తీగను కదిలించడంతో ఒక కరెంటు తీగ తన చేతికి తాకి కరెంట్ షాక్‌కు గురైనదని తనను వెంటనే అన్నారం లోని ఆర్ఎంపీ డాక్టర్ను చూపించడం జరిగిందని తరువాత తొర్రూర్ లోని శరత్ కుమార్ హాస్పిటల్కు తీసుకువెళ్లి ఈసీజీ పరీక్ష అనంతరం డాక్టర్ మరణిం చినదని తెలిపారని మృతురాలి కోడలు దారంసోతు విమల తెలిపారు.

## తాడిచర్లలో మహిళల గోరింటాకు వేడుకలు



**మల్హర్, జూలై 20(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం తెలంగాణ సాంస్కృతి సంప్రదాయమైన ఆషాఢ మాసం సందర్భంగా మహిళలు గోరింటాకు సంబరా లు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు చేతులకు, పాదాలకు గోరింటాకు పెట్టుకుని ఆనందంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గోరింటాకు ఆధ్యాత్మి కతతో పాటు తెలుగు సంస్కృతిలో ఒక ముఖ్యమైన పండుగ అని తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను ఐక్యంగా ఉండి గెలిపించుకోవాలి

- **జెడ్పి మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్**



**వరంగల్ ప్రతినిధి, జూలై 20 (జనంసాక్షి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఎవరు బరిలో నిలిచిన పోటీ చేసిన వారికి అండగా నిలిచి విజయం వైపు అందరూ కలిసికట్టుగా పార్టీ కార్యకర్తలు కంకణం కట్టుకోవాలని వరంగల్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు.ఆదివారం మండలంలోని నాచినపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో లక్ష్మినరసింహ స్వామి దేవాలయంలో పార్టీ సన్నాహక సమావేశం జంగా రంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వరరావు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య , మాజీ సర్పంచ్ పెండ్యాల మమత రాజు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నర్సంపేట నియోజకవర్గంలో పథకాలు తీసుకువచ్చి విద్య వైద్య రవాణా సౌకర్యాలు కల్పించిన ఘనత పెద్దిదే అన్నారు. రైతులకు సంబంధించి మోటార్ పంప్ సెట్లు పైపులు రైతులకు అందుబాటులో ఉండి కరెంటును సక్రమంగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు అధికారులతో రివ్యూ ఏర్పాటు చేసి రైతు పక్షాన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అండగా నిలిచారని పేర్కొ న్నారు. అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధిని ప్రజలలో తీసుకపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ముఖ్యంగా వడగండ్ల భారీ వర్షం వస్తే పంటలు నష్టపోతే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుని తీసుకు వచ్చి అడవి రంగాపురం గ్రామంలో పంట పరిశీలన చేసి వెంటనే ఎకరాకు పదివే ల రూపాయలు ప్రకటించి నర్సంపేట నియోజకవర్గంలో సుమారు 40 కోట్ల పైచిలుకురూపాయలను రైతులకు నష్టపరిహారం ఇప్పిచ్చిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డి కృషి వల్లనే అన్నదాతకు సాయం అందిందని వెల్లడించారు. స్థానిక ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలో చేసిన, నాచినపల్లి గ్రామంలో అభివృద్ధిని చెబుతూ ఇప్పుడు చేస్తున్న ప్రభుత్వం నెరవేరని హామీలు ఇచ్చి ఆరు గ్యారంటీలతో మాయమాటలతో మోసం చేసి ఓట్లను దండుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ నాయకుల నిర్వాకం ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి నోచుకోకుండా పంచాయతీలకు సర్పంచ్ లేకుండా అభివృద్ధి కుంటుపడిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గెలిచి సంవత్సన్నర కాలంలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా మంజూరు చేసిన పనులను రద్దు చేస్తూ కక్ష సాధింపులతో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు.రాజకీయ కక్షలతో చెరువులో మట్టి అమ్ముకోవడం ప్రోటోకాల్ పాటించకపోవడం అహంకార పూరితంగా వ్యవహరిస్తున్న తీరును ప్రజల దృష్టికి తీసుకువెళ్లి స్థానిక సంస్థల్లో మంచి మెజార్టీని సాధించాలని మండల నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి వంగేటి అశోక్,మోతే జైపాల్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ గుడిపల్లి జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచులు పెండ్యాల మమత రాజు. నాతి వెంకటేశ్వర్లు, రవీందర్,మాజీ ఉప సర్పంచ్ జంగా రాజిరెడ్డి మాజీ ఎంపిటిసి మమత మోహన్. సొసైటీ డైరెక్టర్ నల్ల శ్యామ్ సుందర్ రెడ్డి. మండల కార్యదర్శి నర్ర రమణారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు చెప్పాలరాజు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బండారి రాము పాల్గొన్నారు.

# పట్టణాలకే పరిమితమైన వ్యవసాయ అధికారులు

- **ఫర్టిలైజర్స్ షాప్‌లో కొనసాగుతున్న నకిలీ దందా**
- **యూరియా కొరత ఏమైంది**




**కాటారం జూలై 20 (జనంసాక్షి):** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారులు పనిచేసే చోటే నివాసాలు ఉండాలని నిబంధనలను ఉన్నప్పటికీ కొందరు అధికారులు పట్టణాలకే పరిమితమై కార్యాలయాలకు చుట్టపు చూపుగా వచ్చిపోతూ కాలాన్ని వెల్లదిస్తున్నారు. పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాటారం డివిజన్ కొందరులో అధికారుల అప్ అండ్ డౌన్ చేస్తున్నారు. దీంతో కాటారం, మహ ముత్తారం, మల్హర్, మహాదేవపూర్, పలిమెల మండలాల్లో అభివృద్ధి కుంటుపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాల ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నప్పటికీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజలకు, రైతులకు సంక్షేమ పథకాలు అందడం లేదని తెలుస్తుంది. కొందరు అధికారులు స్థానిక జిల్లా కాకుండా పక్క జిల్లాలలో నివాసాన్ని ఏర్పాటు చేసుకొని అడపాదడపా వచ్చిపోతూ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న లక్షల జీతాలను పొందుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి విశిష్ట సేవలను అందించవలసిన అధికారులు పట్టణాల్లో ఉండి ఇతర వ్యాపారాలు, ఇతర సంస్థల్లో పనిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పూర్తి వివరాల్లోకి వెళితే కాటారం మండల కేంద్రంలో ఉండవలసిన మండల వ్యవసాయ అధికారి పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని నుండి వచ్చిపోతూన్నారు. మండల కేంద్రంలో ఉండి విధులు నిర్వర్తించ వలసిన ఆ అధికారి, పట్టణాలకే పరిమితం కావడం మూలంగా రైతులు నష్టపోతున్నారు. అలాగే వ్యవసాయ అధికారి పరిస్థితి ఈ విధంగా ఉంటే సంబంధిత క్లస్టర్ లో ఉండవలసిన విస్తరణ అధికారులు మండల కేంద్రానికి పరిమితం అవడం కొసమెరుపు. అభివృద్ధిలో ముందున్న కాటారం మండల పరిస్థితిలో ఉంటే అడవి మండలాల సంగతి దేవుడెరుగు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు కడుతున్నప్పటికీ రైతులకు సకాలంలో ఎరువులు అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఏది ఏమైనప్పటికీ స్థానికంగా ఉండని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# చికిత్స పొందుతూ వికలాంగుడు మృతి



**చెన్నారావుపేట,జూలై 20(జనంసాక్షి):** పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న వికలాంగుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని జీడిగడ్డ తండా గ్రామంలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం... ఇదే జీడిగడ్డ తండాకు చెందిన గుగులోతు లచ్చిరామ్ కవిత దంపతులకు రాకేష్, లోకేష్ ఇద్దరు కుమారులు. ఇద్దరు కుమారులు కూడా వికలాంగులే. చిన్న కుమారుడు లోకేష్ (22) అనే వికలాంగుడు ఈనెల 5వ తేదీన తన ఎలక్ట్రికల్ సైకిల్ తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఎలక్ట్రికల్ సైకిల్ మీద పడడంతో ఎడమ కాలు విరిగింది. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించుకుని తీసుకువచ్చారు. ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. తన అమ్మానాన్న ఇద్దరు వికలాంగులను చూసుకోవడం ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితుల్లో ఎడమ కాలు విరగడంతో ఇంకా ఇబ్బందులకు గురవుతున్నారని మనస్తాపం చెంది ఈనెల 15వ తేదీన రాత్రి అందరూ పడుకున్నాక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకు న్నాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిని సన్మానించిన ఆసిఫ్



**చెన్నారావుపేట, జూలై 20(జనంసాక్షి):** కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షులుగా ఎన్నికైన సిద్దన రమేష్‌ను ఆదివారం చెన్నారావుపేట మండల కాంగ్రెస్ యూత్ నాయకులు మహ్మద్ ఆసిఫ్ సన్మానించారు.జల్లి కాంగ్రెస్ యూత్ నాయకులు ఇండ్ల సునీల్, మెండె విజేందర్, పిల్లల వీరన్న, అంబాల రంజిత్ కూమార్, నాసం నవీన్, పోలిశెట్టి సతీష్, సముద్రాల బిక్షంలతో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, కందిక ప్రవీణ్, పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన

- **మాజీ మంత్రి ఎర్రబెల్లి**



**పాలకుర్తి, జూలై 20(జనంసాక్షి):** మండల కేంద్రానికి బిఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు సలేంద్ర శంకర్ తండ్రి సలేంద్ర సుదర్శన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్రెడ్డి తల్లి మల్లమ్మ, వేరువేరుగా అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ఆండగా ఉంటానని వారికి మనోధైర్యంతో కల్పించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జెడ్పిటీసీ పుస్కూరి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నాగిరెడ్డి, ముస్కు రాంబాబు మాచెర్ల ఎల్లయ్య, పాము శ్రీనివాస్, కమ్మగాని నాగన్న, కమ్మగాని మధు, ఎండి ఇమామ్, బండి కిరన్, రాజేంద్రచారి, సలేంద్ర సోమన్న, బెల్లి యుగెందర్, జిట్టబోయిన కొమురెల్లి, గాదెపాక శ్రీనివాస్, బండి మదు, కమ్మగాని సుధాకర్, ఎండి యాకూబ్, మహేందర్ నాయక్, సురేష్ నాయక్, ఉన్నారు.

# నేడు నీటి సరఫరా బంద్


- **పైప్‌లైన్‌కు కొనసాగుతున్న లీకేజీ మరమత్తు పనులు**

**వరంగల్ ఎంజీఎం జూలై 20(జనంసాక్షి):** పోతన నగర్ ప్రాంతంలో పైప్‌లైన్‌కు లీకేజీ మరమత్తు పనులు కొనసాగుతున్నందున దేశాయిపేట ఫిల్టర్ బెడ్ పరిధి లోని పలు ప్రాంతాల్లో నేడు(సోమవారం) నీటి సరఫరాను నిలిపి వేస్తున్నట్లు బల్దియా ఈ ఈ రామోజు శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు.ఇట్టి కారణంగా ఫిల్టర్ బెడ్ పరిధి లోని ప్రాంతాలైన కొత్తవాడ,రంగంపేట,శ్రీనివాస కాలనీ, పోతన నగర్, రాజీవ్ కాలనీ, పాపయ్య పేట, రామన్నపేట, తీగల గుట్ట, గాయత్రి కాలనీ, వాసవి కాలనీ,దుర్గాదేవి కాలనీ దత్త క్షేత్రం ప్రాంతం, రఘునాథ కాలనీ, ఓఎస్ నగర్, పాఠక్ మహేళా, షేర్పుర,ఎల్లంబజార్, బీట్ బజార్ ప్రాంతాల్లో ఒక రోజు (సోమవారం) నీటి సరఫరా జరగదని అట్టి ప్రాంత వాసులు గమనించి,సహకరించాలని కోరారు.

# టేకుమట్ల వికలాంగుల మండల అధ్యక్షునిగా అంబుల కుమారస్వామి యాదవ్

**టేకుమట్ల జూలై 20 (జనంసాక్షి):** టేకుమట్ల మండల వికలాంగుల అధ్యక్షునిగా టేకుమట్ల మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన అంబుల కుమారస్వామి యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం టేకుమట్ల మండల కేంద్రంలోని పిఆర్ఎం ఆర్ గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రేణికుట్ల శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి హాజరై వికలాంగుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జూలై 25న భూపాలపల్లి లో జరిగే మందకృష్ణ మాదిగ మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండల కమిటీని ఆయన ప్రకటిస్తూ అధ్యక్షునిగా అంబుల కుమారస్వామి యాదవ్, ఉపాధ్యక్షునిగా పోతుగంటి కుమార స్వామి, పాండ్రాల రాజయ్య,ప్రధాన కార్యదర్శిగా కొండ్ర తిరుపతి, కోశాధి కారిగా కాసాని మల్లయ్య, సహాయ కార్యదర్శిగా మాచర్ల ఓదెలు, సంయుక్త కార్యదర్శిగా కానుగంటి మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అంబుల కుమారస్వామి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ రుద్రరాపు రామచంద్రర్ గాజుల బిక్షపతి వికలాంగుల సంఘ జిల్లా అధ్యక్షుడు వంశీ కృష్ణ, గౌడ్ మండల నాయకులు రామ్ రామ్ చందర్, అక్కల రాజయ్య, బోయిని కిష్టయ్య మండలంలోని వికలాంగులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట మండల నూతన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు సన్మానం



**చెన్నారావుపేట, జూలై 20 (జనంసాక్షి):** కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డిని ధర్మ తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్ సన్మానించారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలో శాలువా కప్పి ఘనంగా సన్మానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బోడ రవి, రాజు, వీరన్న, దస్రు, రవి, నరసింహ, శ్రీనివాస్, ప్రవీణ్, పాల్గొన్నారు.